# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

శనివారం 19
జూన్ 2025



## సహకార సంఘాల ఆకస్మిక తనిఖీలు



**మల్లాపూర్, జూలై 18 (నినాదం):** మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పరిధిలో యూరియా విక్రయాలను జిల్లా సహకార అధికారి సి. హెచ్. మనోజ్ కుమార్ శుక్రవారం ఆకస్మికం గా తనిఖీ చేశారు. చిట్టాపూర్, సిర్పూర్, మల్లాపూర్, ముత్యం పేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో యూరియా విక్రయాల తీరు డీసీవో పరిశీలించారు. రైతులకు అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచాలని, పివోయెస్ మిషన్ ద్వారా మాత్రమే ఎరువులను విక్రయించాలని ఆదేశించారు. రైతులకు ఆధార్ కార్డు, పట్టాదారు పాసుపుస్తకాల ద్వారా పంట విస్తీర్ణం ఆధారం గా యూరియా విక్రయించాలని సూచించారు. జిల్లా సహకార అధికారి వెంట మెట్ పల్లి క్లస్టర్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఏం. శ్రీనివాస్, సీనియర్ ఇన్స్పెక్టర్ నిజాముద్దీన్, సహకార సంఘాల కార్యదర్శులు రవితేజ, రాజేశ్వర్, రమేష్ తదితరులు ఉన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### -పంచాయతి కార్యదర్శి పుష్ప రాజ్



**ఆళ్లపల్లి జూలై 18 నినాదం :** మండల పరిధిలోని మర్కోడు గ్రామపంచాయతీలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో బాగా పంచాయతీ కార్యదర్శి పుష్ప రాజ్, అంగన్వాడీ టీచర్స్, ఆశ వర్కర్లు ఇంటింటికి తిరిగి నీటితొట్లలో నిలువ ఉన్న నీటిని తొలగించాలని ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సీజనల్ వ్యాధులు ప్రభలవుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కారోబరు వెంకన్న, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ సిబ్బంది కే రాములు తదితరులు పాల్గొన్నారు.

## గుడిపల్లి గేట్లు ఎత్తి నీటిని వదిలిన ఎంపీ, ఎమ్మెల్యేలు



**వనపర్తి ప్రతినిధి, జూలై 18 (నినాదం)** కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలోని గుడిపల్లి రిజ ర్వాయర్ గేట్లను శుక్రవారం నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, డిసిసిబి అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, మన్నె జీవన్ రెడ్డి లు శుక్రవారం ఈ కార్యక్రమంలో పాల్గొని గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు.ముందుగా కృష్ణ జలాలకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గేట్లను ఎత్తి ఎడమ కాలువకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్నదాతల శ్రేయస్సు కై కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో గోపాల్ పేట్ ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సత్యశీలారెడ్డి, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, పర్వతాలు, నీటిపారుదల శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పోచమ్మ ఆలయంలో
## ఆడపడుచుల మెహంది కార్యక్రమం



**నినాదం కాగజ్ నగర్ :** కాగజ్ నగర్ దాడా నగర్ కు చెందిన ఆడపడుచులందరూ పోచమాలయంలో మహేంది కార్యక్రమం నిర్వహించారు ఆషాడ మాసం చివరి ఆదివారం రోజున నిర్వహించనున్న పోచమ్మ బోనాలకు కార్యక్రమం సందర్భంగా ఈ రోజున మహిళలందరూ కలిసి మహేంది వేడుకలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలందరూ పాల్గొన్నారు

## కీసరలో వాహనాలు తనిఖీ

### -చెక్ పోస్టును సందర్శించిన ఎస్ఓటి డీసీపీ రమణ రెడ్డి



**కీసర, జూలై 18, (నినాదం న్యూస్):** మేడ్చల్ జిల్లా, కీసర మండలం, రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఆదేశాల మేరకు కమిషనరేట్ పరిది లో సాయంత్రం ఒక్కసారిగా నాకా బంధి నిర్వహించిన పోలీసులు. వాహనాల తనికి చేస్తున్న సిబ్బందిని పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రతి వాహనని చెక్ చేసిన అనంతరం వాహనాల వివరాలు రికార్డులో నమోదు చేస్తున్నారా లేదా అనీ రికార్డు పరిశీలించిన డీసీపీ. కీసర పోలీస్ స్టేషన్ పరిధి కీసరలో ఇన్స్పెక్టర్ సిఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వాహనాలు తనికి చేయడం జరిగింది. ఓ పక్క వర్షం వస్తున్న విధుల్లో భాగంగా వాహనాలు ఆపి క్షునంగా పరిశీలించి వాహన దారులకు పలు సూచనలు చేస్తున్నారు. వివిధ కారులు ద్విచక్రవాహనాలు కూడా తనికి చేశారు.

## రాచకొండ పోలీస్ 42 ప్రాంతాల్లో నాకబంది



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి,జులై18,(నినాదం):**

రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఆదేశాల మేరకు జోన్ల పరిధిలో 42 ప్రాంతాల్లో నాకాబంధి నిర్వహించారు. ఈ కార్యక్రమం సాయంత్రం 6 గంటల నుంచి 8 గంటల వరకు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, ఉన్నతాధికారుల పర్యవేక్షణలో సమర్థవంతంగా చేపట్టబడిందని కమిషనరేట్ కార్యాలయం పేర్కొన్నది. వర్షం ప్రభావం లేని ప్రాంతాలను ఎంచుకొని నాకా బందీ నిర్వహించడం జరిగినది తెలిపారు.ఇందులో భాగంగా నిషేధిత వస్తువులు, అక్రమ మారణా యుధాలు, ఇల్లీగల్ వెహికల్స్ తరలింపును అరికట్టే ఉద్దేశంతో ఈ తనిఖీలు నిర్వహించబడ్డాయి. ప్రజల సహకారంతో ఈ నాకబంధి శాంతియుతంగా కొనసాగింది. భద్రతకు సంబంధించి అవసరమైతే రాబోయే రోజులలో ఇలాంటి తనిఖీలు మరింత కట్టుదిట్టంగా కొనసాగిస్తామని రాచకొండ పోలీస్ అధికారులు తెలిపారు.

## మద్యానికి బానిసై వ్యక్తి బలవన్మరణం

### -అంతారం గ్రామంలో ఘటన




**చేవెళ్ల జులై 18( నినాదం ):-** మద్యానికి బానిస అయిన వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలోచోటుచేసుకుంది. చేవెళ్ల మండల పరిధిలోని అంతారం గ్రామానికి చెందిన వడ్ల మనోహర్ చారి తండ్రి బుచ్చయ్య వయస్సు 40 సంవత్సరాలు, గత 6 నెలలుగా ఏ పని చేయకుండా తాగుడు బానిస అయ్యాడని, శుక్రవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరు సమయంలో చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషయమై భార్య వడ్ల పద్మ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలుసులు తెలిపారు.

## పది ఏళ్లలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు రాలేదు

**మొదటి విడత 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చాం**
**మండలానికి 1286 కొత్త రేషన్ కార్డులు వచ్చాయి**
**రానున్న రోజుల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తాం**
**మండల పర్యటనలో మంత్రి పొన్నం ప్రభాకర్**



**భీమదేవరపల్లి జూలై 18 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర మంత్రి హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ శుక్రవారం రోజు హుస్నాబాద్ నియోజకవర్గంలోని భీమదేవరపల్లి మండలంలో పర్యటించే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. మండలంలో కొత్తకొండ వీరభద్ర స్వామిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం కొత్తకొండ నుండి నారాయణగిరి వరకు మంజూరైన రోడ్డు శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత ముల్కనూర్ లో ఓపెన్ జిమ్ ను ప్రారంభించారు. వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. తర్వాత ముల్కనూర్ మోడల్ స్కూల్ లో విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. పాఠశాలలో నీటి సమస్య నుతీరుస్తానని విద్యార్థులకు హామీ ఇచ్చారు.ముల్కనూర్ ఎస్బిఐ ఎదురుగా బీసీ కాలనీ నుండి కొత్తపల్లికి వెళ్లే రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అనంతరం ముల్కనూర్లోని శ్రీ గార్డెన్లో నిర్వహించిన సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, జిల్లా అధికారులతో కలిసి నూతన రేషన్ కార్డులు పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల పోస్టింగ్ కాపీలు, కల్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు సీఎంఆర్ఎఫ్ చెక్కులు, మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగామంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గంలో నిన్న కోహెడ మండలం లో గవర్నర్ గారి ద్వారా స్టీల్ బ్యాంక్ ప్రారంభం చేసుకున్నాం..ఈ మండలంలో 44 మహిళా సంఘాలు ఉంటే 21 మొదటి దశలో ఇస్తున్నాం.. త్వరలో 23 సంఘాలకు ఇస్తాంప్లాస్టిక్ రహిత గ్రామాలుగా మారుస్తాం.. పెళ్ళిళ్ళు శుభకార్యాల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను తగ్గించి స్టీల్ సామాగ్రి వాడాలి ప్లాస్టిక్ వాడకం వల్ల క్యాన్సర్ ఇతర వ్యాధులు వచ్చే అవకాశం ఉందివేడి అన్నం ప్లాస్టిక్ కవర్ లో వేసుకొని తినడం వల్ల అది విషం గా మారి క్యాన్సర్ సంబంధిత వ్యాధులు వస్తాయి..అందరూ స్టీల్ వస్తువులు మోదుగా ఇస్తారు వాడాలి నియోజకవర్గంలో 340 హోటల్ ఉంటే హోటల్ కి 100 చొప్పున 34 వేలు గ్లాస్ లు అందించాంభీమదేవరపల్లి మండలంలో 49 హోటల్ లకు 4900 స్టీల్ గ్లాసులు అందించాం..ప్లాస్టిక్ లో చాయ్ తాగడం వల్ల మనకి మనం పైసలు ఇచ్చి కాన్సర్ తెచ్చుకుంటున్నట్లు..గత 10 ఏళ్లలో ఈ మండలానికి ఒక్క డబుల్ బెడ్ రూం కూడా రాలేదు.. నిజమైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం..మొదటి సంవత్సరం 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం..ఇప్పుడు రెండవ దశ ఇల్లు వస్తున్నాయిప్రతి ఇంటి నిర్మాణానికి 8 ట్రాక్టర్ ల ఇసుక ఉచితంగా ఇస్తున్నాంమీకు ఇల్లు కట్టుకోవడానికి పెట్టుబడికి మహిళా సంఘాల నుండు లక్ష రూపాయల రుణం ఇస్తారు.400- 600 చదరపు అడుగుల లోపే ఇల్లు నిర్మించాలి అని చెప్పింది.ప్రజా పాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ఎన్నో సంక్షేమ పథకాలు అభివృద్ధి తో ముందుకు పోతున్నాం..10 సంవత్సరాల తర్వాత రేషన్ కార్డులు వస్తున్నాయి..గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వలేకపోయింది..1286 రేషన్ కార్డులు భీమదేవరపల్లి మండలానికి మంజూరు అయ్యాయిడబ్బులు ఉన్నోళ్లు మాత్రమే తినే సన్న బియ్యం అందరికీ పంపిణీ చేస్తున్నాం 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా విడుదల చేశాం..పంట పెట్టుబడి సహాయం కింద అందించాంరైతులకు 2 లక్షల వరకు రుణమాఫీ చేశాం..200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం .500 కి గ్యాస్ సిలిండర్ అందిస్తున్నాం..ఆర్టీసీ లో ఇప్పటి వరకు 200 కోట్ల మంది మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందించాం.. దాదాపు 7 వేల కోట్ల రూపాయలు మహిళలు అదా చేశారు.మహిళలు రాష్ట్రంలో ఎక్కడికి వెళ్ళాలన్న ఆర్టీసీ లో ఉచితంగా ప్రయాణం చేస్తున్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలందించాలి



**మల్లాపూర్, జూలై18 (నినాదం):** నేరాల నియాత్రణకు గ్రామాల్లో విజిబుల్ పోలిసింగ్ పై దృష్టి సారించాలి.యువతకు మత్తు పదార్థాల వలన కలిగే అనర్థాలపై, సైబర్ నెరలపై చైతన్యాన్ని తీసుకురావాలి. వార్షిక తనిఖీల్లో భాగంగా మల్లాపూర్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ వార్షిక తనిఖీ లో భాగంగా మల్లాపూర్ పోలీస్ స్టేషన్ జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా ఎస్పి పోలీస్ స్టేషన్ పరిసరాలను, వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించి కేసు వివరాలను తెలుసుకున్నారు. స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని అన్నారు. నేరాల నివారనే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు. త్వరలో లోకల్ బాడీ ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నందును అధికారులు,సిబ్బంది సన్నద్ధంగా ఉండాలి పకడ్బంది గా పని చేయాలని, గ్రామాలలో జరిగే శాంతి భద్రతల అంశాలను ముందస్తు సంచారం సేకరించి సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. రాబోవు రోజులో కురిసే వర్షాల దృష్ట్యా ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా ప్రణాళికా బద్దంగా పని చేయాలని అన్నారు. వర్షాల ప్రభావం, వరద పరిస్థితిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్య పర్చాలని సూచించారు. ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు యువతకు ప్రత్యేకంగా సైబర్ నేరాల నివారణ పై చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు. పోలీస్ స్టేషన్ అధికారులు,సిబ్బంది పనితీరు భేషుగ్గా ఉందని అన్నారు. అనంతరం సిబ్బంది తో మాట్లాడుతూ... పోలీస్ స్టేషన్ అంతా పరిశుభ్రంగా గా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారుల సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలి అని సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్పీ అశోక్ కుమార్ మొక్కలు నాటరు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రాములు ,మెట్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, మల్లాపూర్ ఎస్.ఐ రాజు , ఎస్.ఐ లు అనిల్, చిరంజీవి, రాజు నాయక్, శ్రీధర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## ముల్కనూర్ ఎస్ఆర్కె పాఠశాలలో బోనాల వేడుకలు



**భీమదేవరపల్లి జూలై (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమాదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ గ్రామంలోని ఎస్ ఆర్ కె పాఠశాలలో బోనాల పండుగను పురస్కరించుకుని ముందస్తు వేడుకలు జూలై 17న ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో పాలుపంచుకొని బోనాలు ఎత్తి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సాంప్రదాయ పాటలకు నాట్యాలు ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణ ఉత్సాహంతో నిండిపోయింది. విద్యార్థుల ప్రతిభను మెచ్చిన పాఠశాల ప్రిన్సిపాల్ కాశిరెడ్డి ఆదిరెడ్డి మాట్లాడుతూ, "ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులలో తెలంగాణ తల్లి పట్ల గౌరవాన్ని పెంపొందిస్తాయి. మన సంస్కృతి, సంప్రదాయాలను తరాల తరబడి అందించేందుకు ఇది మంచి వేదిక" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉపాధ్యాయ బృందం కవిత, సంధ్యారాణి, ప్రవళిక, రుచిత, సైనిక, అశ్విని, జ్యోతి, రామకృష్ణ,అపర్ణ, సోనియా సమిష్టిగా నిర్వహించారు.

## ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం : మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్




**ఎల్కతుర్తి. జూలై18.(నినాదం న్యూస్):** ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి, పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మండల కేంద్రంలోని శ్రీ సత్య సాయి గార్డెన్ , రేషన్ కార్డులు పంపిణీ, షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఈ రోజుల్లో అందరూ ప్లాస్టిక్ గ్లాసుల్లో టీ తాగుతున్నారు, ప్లేట్లలో వేడి అన్నం తింటున్నారు. అందువల్ల క్యాన్సర్, గర్భసంచి ఇతరత్రా వ్యాధులు వస్తున్నాయని, అన్నారు.ఇకనుండి స్టీల్ ప్లేట్లు స్టీల్ గ్లాసులను వాడాలని సూచించారు.హుస్నాబాద్ లోని 7 మండలాల్లో తన తండ్రి పొన్నం మల్లయ్య ట్రస్ట్ పేరు మీద అన్ని మహిళా సంఘాలకు సరిపడా స్టీల్ ప్లేట్లు గ్లాసులు గిన్నెలు తదితర వస్తు సామాగ్రి అందిస్తున్నానన్నారు. వాటికి ఎలాంటి ఖర్చు లేకుండా ఉచితంగా ఇస్తున్నామని గ్రామములో ప్లాస్టిక్ అనేది కనబడకూడదన్నారు. అదేవిధంగా బస్టాండ్ లో ఉన్న 50 మంది హోటల్ వారికి ఒకొకరికి 100 గ్లాసుల చొప్పున ఉచితంగా అందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే, ఉచిత బస్సు, కరెంటు, రెండు లక్షల రుణమాఫీ, సన్న బియ్యం, రైతుబంధు, మహిళలకు వడ్డీ లేని రుణాలు, కాకుండా ప్రతి మండలానికి సోలార్ కరెంటు బస్సు, అన్నపూర్ణ క్యాంటీన్లు, ఇచ్చామని గుర్తు చేశారు. ఎలుకతుర్తి బస్టాండ్ సుందరీకరణ 3 కోట్లతో చేసామన్నారు. ట్రిబుల్ ఐటీ కోసం స్థలం సేకరించామని, ట్రిబుల్ ఐటి వస్తుందన్నారు. నాలుగు కోట్ల రూపాయలతో 132 కేవి కరెంటు సబ్స్టేషన్ మంజూరయిందని తెలిపారు.468 కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేశారు. 68 మందికి షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి అందజేశారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ శ్రీను, అడిషనల్ పీడీ వెంకటేశ్వర్లు, తాసిలార్ ప్రసాదరావు, ఎంపీడీవో విజయ్ కుమార్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, మాజీ అధ్యక్షులు సుఖిన సంతాజీ, గోలి రాజేశ్వరరావు, అశోక్ రెడ్డి, అంబాల శ్రీకాంత్, హి%శీ%గే శ్రీకాంత్, డాక్టర్ రమేష్ బాబు, ముప్పు శ్రీనివాస్ దాట్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నవ క్రాంతి ఆధ్వర్యంలో శిక్షణ



ఎలకతుర్తి జులై18(నినాదం న్యూస్):హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం జీలుగుల గ్రామంలో ఉత్తమ పత్తి యాజమాన్య పథకం ప్రపంచ వన్యప్రాణి సంరక్షణ నిధి సహకారంతో నవ క్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కృషి విజ్ఞాన కేంద్రం అగ్రనామీ శాస్త్రవేత్త విజయ్ కుమార్ మాట్లాడుతూ రైతులు తప్పకుండా మట్టి పరీక్ష చేసుకొని, %శీఅఠ్ వర్ తీవంబశ్రీం% ఆధారంగా ఎరువుల వినియోగించాలని, ముఖ్యంగా 4%=% పద్ధతిలో సరైన పోషకాన్ని, సరైన మోతాదులో, సరైన సమయంలో, సరైన ప్రదేశంలో వేసుకోవాలనీ, రైతులు గ్రామంలోని మట్టి పరీక్షల సమాచారాన్ని వినిగించుకోవాలనీ అన్నారు.రైతులు సేంద్రియ ఎరువులు చేరువు మట్టి మరియు జీవన ఎరువులు (%గాదీ, ఖవీదీ% వినియోగం పెంచాలనీ. పంట వైవిధ్యం పెంచేందుకు మరియు నేలని కప్పిఉంచేందుకు అంతరపంటలు, రక్షక, ఎర పంటలు సాగు చేయాలనీ, సూచించారు. కాంప్లెక్స్ ఫర్టిలైజర్స్ వినియోగించరాదని తద్వారా బోరాన్, జింక్, మెగ్నీష్యం వంటి సూక్ష్మ పోషకలోపాలు ఏర్పడతాయని. అన్నారు.రైతులు %ఔజ% జీవామృతం వాడుకోవాలని, పంట అవశేషాలను నేలలో కలియ దున్నటం. బయోచర్ చేయటం వల్ల నేల ఆరోగ్యం పెంపొందడమే కాకుండా కార్బన స్థిరీకరణ నేలలో జరుగుతుందని, %+ు+% ఉద్గారాలు వెలువడి వాతావరణంలో మార్పులు జరగకుండ కాపాడుతుందని అన్నారు .బీసీఐ మాస్టర్ ఫీల్డ్ ఫెసిలిటేటర్ వంగ రఘు మాట్లాడుతూ.రైతులు మారుతున్న వాతావరణ పరిస్థితులకు వర్షాపాత సరళి, సమయం మరియు పరిమాణం ఆధారంగా విత్తన రకాలను, విత్తన సమయంలో మార్పులు చేసుకోవాలని, నీటి ఉత్పాదకత పెంపొందించుకోనేలా డ్రిప్, స్ప్రింక్లర్ వంటి సూక్ష్మ నీటి పారుదల పద్ధతుల పాటించాలనీ, అత్యవసర పరిస్థితులైన విత్తే, పూత,కాత సమయాల్లో సాలు విడిచి సాలు వంటి పద్ధతులు పాటించి నీటివృధా అరికట్టాలని, సేంద్రియ ఎరువుల వినియోగం వల్ల నేలలో తేమశాతం, నీటి నిల్వ సామర్థ్యం పెరుగు తుందని, అన్నారు.అధికవర్షాల సమయంలో మురుగు నీటి కాలువలు తీసి, అధికంగా నిలిచిన నీటిని బయటకి పంపాలని ఆసమయంలో మొక్కలకి అవసరమైన పోషకాలు పైపిచికారీ ద్వారా అందించాలని, 45 రోజుల వరకు ఎలాంటి పురుగుమందు పిచికారీ చేయరాదని, రసాయన ఎరువులు పురుగుమందుల వల్ల నీటకాలుష్యం నీటి ఆవరణ వ్యవస్థలు దెబ్బతింటాయని వీటిని సంరక్షించాలని. గుర్తింపుపొందిన విత్తనాలుకొని, రసీదులు తీసుకోవాలని అన్నారు.

## జిల్లా గ్రంథాలయ చైర్మన్గా
## కోట రాజబాబు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా కాటారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు ఎన్నికయ్యారు. ఈ మేరకు రాష్ట్ర గ్రంథాలయ డైరెక్టర్ శ్రీహరి శుక్రవారం ఆర్డర్ కాపీని విడుదల చేశారు. రాజబాబు మహాదేవపూర్ సర్పంచ్ గా పని చేశారు. ప్రస్తుతం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతగా పేరుగాంచిన కోట రాజబాబుకు జిల్లా గ్రంథాలయ చైర్మన్ పదవి దక్కటం పట్ల మహాదేవపూర్ మండల వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


## గణితం పై పట్టు సాధించి మంచి ఫలితాలు సాధించండి

### -వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి, జూలై 18 (నినాదం)** విద్యార్థులు తమ లక్ష్యాలను స్పష్టంగా ఏర్పరచుకుని అందుకు అనుగుణంగా మంచి ఫలితాలను సాధించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. శుక్రవారం కలెక్టర్ పెబ్బేరు మండలంలోని జెడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్ గణితంపై పట్టు సాధించేందుకు సులభమైన ఫార్ములాలు, స్మార్ట్ ట్రిక్స్ నేర్చుకోవాలని సూచించారు. విద్యార్థులు తమ లక్ష్యాలను స్పష్టంగా ఏర్పరచుకుని మంచి ఫలితాలను సాధించాలని ప్రోత్సహించారు. విద్యాధికారులు పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలను పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులకు అనుకూలమైన, ఆకర్షణీయమైన పాఠశాల వాతావరణం కల్పించాలన్నారు. పెబ్బేరు లోని వెనకబడిన కులాల బాలుర వసతి గృహాన్ని సందర్శించిన కలెక్టర్ అక్కడ మౌలిక వసతులను, విద్యార్థులకు కావాల్సిన సదుపాయాలను పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వసతి గృహంలో అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని, తహసిల్దార్ మురళి, ఎంపీడీవో, ఏఎంఓ మహానంది, అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు

## యూరియా ఇప్పించండయ్యా



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):** ఓట్లు వేసిన ప్రజలకు అండగా నిలిచి వారి ఆకలి తీర్చాల్సిన బాధ్యత నాయకుడిపై ఉంటుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. శుక్రవారం కాటారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ఎదుట యూరియా కోసం క్యూలైన్లో నిల్చున్న రైతులను కలిసి వారితో మాట్లాడారు. రెండు మూడు రోజులుగా యూరియా కోసం లైన్లో నిల్చుంటున్నామని తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ ప్రాంత ప్రజల కష్టాలను, సమస్యలను ప్రభుత్వానికి, స్థానిక ఎమ్మెల్యేకు చెప్పినా స్పందించడం లేదన్నారు. ఇంత పెద్ద సమాజంలో ఎక్కువ సంఖ్యలో ఉన్న వ్యవసాయకూలీలు, రైతులు, కార్మికులు మూడు ఓట్లు ఉన్న మీ కుటుంబాన్ని అనేక మార్లు ఆదరించి అవకాశం కల్పించినా మా గురించి ఆలోచన చేయడం లేదని చెప్తున్నా పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు, ఎప్పుడుఓట్లు వచ్చినా కాటారం మండల ప్రజలకు దుద్దిళ్ల కుటుంబానికి వేలలో మెజార్టీ ఇస్తున్నారని, మెజార్టీ ఇచ్చే కాటారం ప్రజల గోస మంత్రికి పట్టదా అని ఆయన ప్రశ్నించారు. అధికారం, మంత్రి పదవి వచ్చేందుకు కారణమైన కాటారం ప్రజల గురించి ఎందుకు ఆలోచన చేయడం లేదన్నారు. వర్షాభావ పరిస్థితులు నెలకొనడం మూలంగా ఇంకా పూర్తి స్థాయిలో వరి నాట్లు కాలేదని, ఈ సమయంలోనే రైతులు ఇలా క్యూలైన్లలో రోజుల తరబడి నిలబడితే నాట్లు పూర్తి అయితే ఇంకా పరిస్థితి ఎలా ఉంటుందోమంత్రి ఆలోచన చేయాలన్నారు. దేశంలో తమ కుటుంబానికే కోట్లు సంపాదించుకుని ప్రజలను గాలికివదిలేసే నాయకుడు ఎవరైనా ఉన్నారా అంటే అది కేవలం మంథని ఎమ్మెల్యే అని ఆయన ఎద్దేవా చేశారు. ఈ సీజన్లో రైతులకు పచ్చిరొట్టే విత్తనాలు, పప్పు దినుసుల విత్తనాలు అందించడంలో ప్రభుత్వం విఫలం అయిందని విమర్శించారు.ఇప్పటికైనా ప్రభుత్వం, మంథని ఎమ్మెల్యే స్పందించి వరినాట్లు పూర్తయే సమయానికి రైతులకు సరిపడా యూరియను అందుబాటులోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు.

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

శనివారం, జూలై 19, 2025


## స్థానిక సంస్థల ఎన్నికల

# సమరానికి పార్టీ శ్రేణులు సిద్ధం కావాలి

**స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలిచే విధంగా కార్యకర్తలు సైనికుల పనిచేయాలి**

**జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి, పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ ఎమ్మెల్యే బక్కిని నరసింహులు, నన్నూరి నర్సిరెడ్డి**



**కరీంనగర్, జులై 18(నినాదం)**
తెలుగుదేశం పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం పార్లమెంట్ అడ్ హాక్ కమిటీ కన్వీనర్ వంచ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నియోజకవర్గ కార్యాలయంలో జరిగింది. ముఖ్య అతిథులుగా జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి, పోలిట్ బ్యూరో సభ్యులు, మాజీ ఎమ్మెల్యే బక్కిని నరసింహులు జాతీయ పార్టీ అధికార ప్రతినిధి, టీటీడీ బోర్డు సభ్యులు, కరీంనగర్ పార్లమెంట్ పరిశీలకులు నన్నూరి నర్సిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ, పెండింగ్ లో ఉన్న కమిటీలు పూర్తిచేసి గ్రామ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేస్తూ, పార్టీకి పూర్వం తీసుకురావాలని పార్టీ శ్రేణులకు పిలుపునివ్వడం జరిగింది. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల సమరానికి పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని, గ్రామాలలో తెలుగుదేశం పార్టీకి మంచి ఆదరణ ఉందని, పార్టీ ప్రభావం ఎంత ముఖ్యమో స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థి విజయం సాధించే ఇమేజ్ కూడా అంతే ముఖ్యమన్నారు. పార్టీ తరఫున పోటీ చేసే అభ్యర్థులు వ్యక్తిగత ఓటు బ్యాంక్ కలిగి ఉంటే ఎన్నికలలో గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. గ్రామస్థాయి నుండి పార్టీ కార్యకర్తలు సమన్వయంతో కలిసి పనిచేయాలని, తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి, రైతుల కోసం, బీసీల కోసం, మహిళల కోసం, యువత కోసం చేసిన కృషిని ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలిచే విధంగా కార్యకర్తలు సైనికుల పనిచేయాలని అన్నారు. పార్టీ శ్రేణులు ఎన్నికలలో కసితో పనిచేసి తెలుగుదేశం పార్టీ సత్తా చాటాలన్నారు.టిఆర్ఎస్ పార్టీ పదేళ్లు అధికారంలో ఉండి స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిందని, గ్రామాలలో అభివృద్ధి కుంటుపడేసి కుట్రలు కుట్రంతాలతో పాలన సాగించారు. కెసిఆర్ కుటుంబ సభ్యులు అధికారం కోల్పోగానే చంద్రబాబుపై పిచ్చెక్కి మాట్లాడుతున్నారన్నారు. నిధులు రాహుల్ గాంధీకి, నీళ్లు చంద్రబాబుకు అని మళ్ళీ ఆంధ్ర, తెలంగాణ సెంటిమెంటు తెర మీదకి తెస్తున్నారు. తెలంగాణ ప్రజలు టిఆర్ఎస్ పార్టీ పట్ల అప్రమత్తంగా ఉండి తెలంగాణలో వారి కుట్రలు కుతంత్రాలు, డ్రామాలు, సాగనివ్వకుండా తిప్పుకొట్టాలన్నారు.

బిఆర్ఎస్ నాయకులు గోదావరి బనకచర్ల ప్రాజెక్టుల నీటి సమస్య తెరపైకి తెచ్చి సెంటిమెంట్తో పబ్బం గడుపుకునే ప్రయత్నం చేస్తున్నారు. బనకచర్లపై కేసీఆర్ కుటుంబం రాజకీయం మానుకోవాలని అన్నారు. కేంద్రం స్పష్టత ఉందని, గోదావరి నుంచి సముద్రంలో కలిసే మిగులు జలాలు ఆంధ్రప్రదేశ్ వాడుకుంటుందని దీనివల్ల తెలంగాణకు ఎలాంటి నష్టం లేదని అన్నారు. బిఆర్ఎస్ పార్టీని ప్రజలు తూ అని గద్ద దింపిన వారికి సిగ్గు లేదన్నారు. తెలంగాణలో ఎన్నికలు వస్తే చంద్రబాబు పేరును వాడుకొని సెంటిమెంట్ రగిల్చి కాలం గడపాలని చూస్తున్నారు. ఈ సమావేశంలో ఆదిలాబాద్ పార్లమెంట్ కన్వీనర్ గొల్లపల్లి ఆనంద్, చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ వెంకటేష్ గౌడ్, పార్లమెంట్ అడ్ హాక్ కమిటీ సభ్యులు కళ్యాణపు ఆగయ్య, దామెర సత్యం, ఆవునూరు దయాకర్ రావు, బత్తుల శ్రీనివాస్ మచ్చ ఆంజనేయులు,, నాగుల బాల గౌడ్, టీగుట్ల రమేష్ కుమార్ ,రొద్ద శ్రీనివాస్, రోద్ద శ్రీధర్, లంక భాస్కర శర్మ, తాటికొండ శేఖర్, ఆకుల కాంతయ్య, తదితర నాయకులు పాల్గొన్నారు.

# కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో విషాదం

**సీనియర్ పోలీసు అధికారి మహేష్ గుండెపోటుతో మృతి**

**జమ్మికుంట, జూలై 18 (నినాదం)**
కరీంనగర్ పోలీస్ ట్రైనింగ్ కాలేజీలో డీఎస్పీగా పని చేస్తున్న మహేష్ శుక్రవారం గుండెపోటుతో హుజురాబాద్ లో మరణించారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్న మహేష్ శుక్రవారం గుండెపోటుకు గురి కావడంతో మృత్యువాత పడ్డారు. ఆయన సతీమణి వి మాధవి హుజురాబాద్ ఏసీపీగా పని చేస్తున్నారు. హుజురాబాద్ నుండి కరీంనగర్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ లో విధులు నిర్వర్తించేందుకు వెల్తుంటారు. శుక్రవారం ఉదయం ఒక్కసారిగా అపస్మారక స్థితికి చేరుకున్న డీఎస్పీ మహేష్ ను వెంటనే హుజురాబాద్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అప్పటికే పరిస్థితి చేయి దాటిపోయిందని గమనించిన హుజురాబాద్ ఆసుపత్రి డాక్టర్లు గంటకు పైగా సీపీఆర్ చేసినా ఫలితం లేకుండా పోయింది. మహేష్ మరణించినట్టుగా డాక్టర్లు ధృవీకరించడంతో మృతదేహాన్ని కరీంనగర్ తరలించారు. 1995 బ్యాచ్ కు చెందిన మహేష్ మరణ వార్త పోలీసులను దిగ్భ్రాంతికి గురి చేసింది.



**మహేష్ మృతికి దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ప్రణవ్...**
హుజురాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి భర్త డిఎస్పి మహేష్ గుండెపోటుతో అకాల మరణం చెందడం దురదృష్టమని వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపిన కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్..

# నూతన గ్రామ పంచాయతీ భవనానికి భూమి పూజ



**వెల్గటూర్,జూలై18(నినాదం):**
మండలంలోని కోటిలింగాల గ్రామం నూతన గ్రామ పంచాయతీ భవనానికి అధికారులు,కాంగ్రెస్ నాయకులు భూమి పూజ చేశారు.రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు.. గ్రామ ప్రత్యేక అధికారి,మండల తహసీల్దార్ శేఖర్, ఎంపీడీవో శ్రీనివాస్ లు,అధికారులు, మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి నూతన గ్రామ పంచాయతీ భవనానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు.గ్రామ పంచాయతీల అభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటి పత్రి శైలేందర్ రెడ్డి అన్నారు.భవన నిర్మాణ పనులను నాణ్యతగా చేపట్టాలని స్థానిక అధికారులకు,కాంట్రాక్టర్ కు గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి,తహసీల్దార్ శేఖర్ సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ రాజ్ శాఖ ఏ ఈ రాజ్ కుమార్,గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఆర్ ఐ రామ్ రెడ్డి,కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి, మాజీ సర్పంచులు మెరుగు మురళి గౌడ్, నక్క మౌనిక – రవితేజ, దాసరి సత్తయ్య,జూపాక ప్రవీణ్, మాజీ ఉప సర్పంచులు గుండాటి సందీప్ రెడ్డి,పోరండ్ల శ్రీనివాస్,జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గంద్ర శ్రీకాంత్ రావు, నక్క లక్ష్మణ్,మన్నే జితేందర్, మన్నే సురేష్, గుమ్ముల వెంకటేష్,రాపాక రాజయ్య, జోగం పోచన్న, నక్క పోచయ్య,రాపాక సత్తయ్య, కుశనపెల్లి లక్ష్మణ్,మూగల శేఖర్,గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంపై ప్రజలకు పెరుగుతున్న విశ్వాసం

**అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం**

**సీఎంఆర్ఎఫ్ చెక్కులతో పేదలకు లబ్ధి**

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి**



**జమ్మికుంట, జూలై 18 (నినాదం):**
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసం పెరిగిపోతుందని గత ప్రభుత్వం 10 సంవత్సరాల పాలనలో చేయని అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలల్లో చేస్తూ ప్రజలు విచ్చే విధంగా రేవంత్ రెడ్డి పాలన కొనసాగుతుందని ఇల్లంతకుంట దేవస్థానం మాజీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దేశిని కోటి అన్నారు. శుక్రవారం జమ్మికుంట పట్టణంలోని వినాయక గార్డెన్లో ఏర్పాటుచేసిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల కార్యక్రమంలో ప్రణవ్ బాబుతో కలిసి పాల్గొన్న కోటి మాట్లాడుతూ, అభివృద్ధికి చిరునామా కాంగ్రెస్ పార్టీ అని 10 సంవత్సరాలకు ముందు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లోని ఏ గ్రామానికి వెళ్ళిన ఇందిరమ్మ ఇల్లు కనబడుతుందని ఆ ఘనత అప్పటి ప్రభుత్వానికి దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. 10 సంవత్సరాలు టిఆర్ఎస్ అధికారంలో ఉన్న ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా నిరుపేదలకు అందించిన పాపాన పోలేదని ఆయన పేర్కొన్నారు. ప్రజా పాలనలో ప్రజా ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందని ఇదే విశ్వాసాన్ని కొనసాగిస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కార్యకర్తలకు ప్రజలకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను గడపగడపకు తీసుకువెళ్లి ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన బాధ్యత ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు ఉందని తెలిపారు. హుజరాబాద్ నియోజకవర్గం లో ప్రణవ్ బాబు సారధ్యంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు బ్రహ్మాండంగా జరుగుతున్నాయని మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్ శ్రీధర్ బాబు ఆశీస్సులతో అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తూ సహకరిస్తున్నారని కోటి తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎవరు ఊహించని విధంగా నియోజకవర్గంలో భారీ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలుచుకుంటుందని ఆయన ఆశ భావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ యూత్ కాంగ్రెస్ నాయకులు పర్లపల్లి నాగరాజు బ్లాక్ కాంగ్రెస్ నాయకులు గూడెపు సారంగపాణి మొలుగూరి సదయ్య తదితరులు పాల్గొన్నారు.

# గండ్రపల్లి పాక్స్ చైర్మెన్ ను పరామర్శించిన ప్రణవ్



**జమ్మికుంట, జూలై 18 (నినాదం):**
జమ్మికుంట మండల పరిధిలోని గండ్రపల్లి పాక్స్ చైర్మెన్ పోల్సాని వెంకటేశ్వర్ రావు ప్రమాదవశాత్తూ గాయపడగా చికిత్స పొందుతున్న ఆయన్ను శుక్రవారం హన్మకొండలోని రోహిణి ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్. అనంతరం ఆయనకు అందుతున్న చికిత్స గురించి డాక్టర్లను అడిగి తెలుసుకొని, మెరుగైన చికిత్స అందించాలని కోరారు. అయన వెంట జమ్మికుంట మండల అధ్యక్షుడు పరుశురాం రావు, హుజూరాబాద్ మండల అధ్యక్షుడు కొల్లూరి కిరణ్, పాక్స్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సంజీవ్ రెడ్డి పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బిఆర్ఎస్ లో ఉన్నట్టు బిజెపిలో గ్రూపులు ఉండవు

**- పార్టీ సిద్ధాంతం కోసం పనిచేసే నాయకులు కార్యకర్తలు బిజెపి సొంతం - వ్యక్తి పూజ, గ్రూపులు బిజెపిలో ఉండవు**

**- ప్రతి ఒక్కరు పార్టీ జెండా కిందే పని చేస్తారు - పార్టీ భావజాలానికి అనుగుణంగా నడిచే వాళ్లకే భవిష్యత్తు**

**- స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేస్తాం - బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**



**జమ్మికుంట, జులై 18 (నినాదం):**
కాంగ్రెస్ , బిఆర్ఎస్ పార్టీలో గ్రూపులు ఉంటాయి కానీ, భారతీయ జనతా పార్టీలో ఏ గ్రూపు ఉండదని, హుజురాబాద్ నియోజకవర్గం బీజేపీలో ఈ వర్గం ఆ వర్గమంటూ ఎలాంటి గ్రూపులు లేవని, ఇదంతా తప్పుడు ప్రచారమని , పార్టీ శ్రేణులు ఇలాంటి విషయాలను, ప్రచారాలను నమ్మవద్దని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం రోజున జమ్మికుంటలో బిజెపి హుజూరాబాద్ నియోజకవర్గ ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడుతూ నమ్ముకున్న పార్టీ సిద్ధాంతం కోసం నిస్వార్ధంగా, కమిట్మెంట్ తో పనిచేసే నాయకులు , కార్యకర్తలు కోట్లాదిమంది బిజెపిలో ఉన్నారని తెలిపారు. వ్యక్తి పూజ, గ్రూపులు బిజెపిలో అసలు ఉండవని , ప్రతి ఒక్కరు పార్టీ జెండా కిందే పనిచేస్తారన్నారు. పార్టీ సిద్ధాంతానికి వ్యతిరేకంగా పనిచేసే వారికి రాజకీయ భవిష్యత్తు ఉండదన్నారు. పార్టీ భావజాలానికి అనుగుణంగా, పార్టీ భవిష్యత్తు కోసం నిరంతరం శ్రమించే వారికి బిజెపిలో తగిన గుర్తింపు ప్రాధాన్యత ఉంటుందన్నారు. కమిట్మెంట్ తో పనిచేసిన వారికి బిజెపిలో గుర్తింపు ఉంటుందని, వాళ్లకే పార్టీలో సమచిత స్థానం, పదవులు , పోటీ చేసే అవకాశాలు ఉంటాయని స్పష్టం చేశారు. హుజురాబాద్ నియోజకవర్గం బిజెపి కి కంచుకోటగా మారిందని, లోవడ జరిగిన హుజురాబాద్ ఉప ఎన్నికతో బిజెపి చరిత్ర సృష్టించిన విషయాన్ని ఎవరు మరిచిపోలేదన్నారు. కార్యకర్తల, నాయకుల సమిష్టి కృషి, కటోర శ్రమతో నాడు అధికార బీఆర్ఎస్ పార్టీ నీ బిజెపి దీటుగా ఎదుర్కొందని తెలిపారు. వందల కోట్లు ఖర్చు పెట్టిన, అధికార దుర్వినియోగానికి పాల్పడిన, కార్యకర్తలు నాయకులను ఎన్నో ఇబ్బందులు పెట్టిన గత కెసిఆర్ ప్రభుత్వానికి బిజెపి చుక్కలు చూపెట్టిందన్నారు. అలాంటి హుజురాబాద్ నియోజకవర్గంలో ప్రస్తుతం గ్రూపు రాజకీయాలనీ తప్పుడు ప్రచారం చేస్తూ, కొంతమంది పార్టీ శ్రేణులను అయోమయానికి, గందరగోళానికి గురి చేయాలని ప్రయత్నించడం అవివేకమన్నారు. హుజురాబాద్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ గౌతం రెడ్డికి పార్టీ సముచిత స్థానం ఇచ్చిందన్నారు. అనేక పార్టీ ప్రోగ్రామ్ లలో ఇన్చార్జి బాధ్యతలను, ఎన్నికల నిర్వహణలో కన్వీనర్ బాధ్యతలను కూడా గౌతం రెడ్డికి ఇచ్చిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. గౌతమ్ రెడ్డి రాజీనామా ఆయన వ్యక్తిగత విషయమన్నారు. పార్టీ మాత్రం గౌతమ్ రెడ్డికి సముచిత స్థానం, పదవులు ఇచ్చి గుర్తింపునిచ్చిందన్నారు. వ్యక్తి కోసం పనిచేస్తే పార్టీలో ప్రోత్సహించే ప్రసక్తే లేదన్నారు. వర్గాలు గ్రూపులు అంటే ఉపేక్షించే ప్రసక్తి లేదని హెచ్చరించారు. పార్టీ కోసం పనిచేసిన వారికి రాబోయే ఎన్నికల్లో తగిన గుర్తింపు లభిస్తుందని, వారందరికీ పార్టీ టికెట్లు, అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. రాబోయే స్థానిక స్థానిక సంస్థ ఎన్నికల్లో హుజురాబాద్ నియోజకవర్గంలో బిజెపి సత్తా చాటి చెప్పి, కాషాయ జెండా ఎగరవేయడానికి పార్టీ శ్రేణులు అందరూ సమాయత్తం కావాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, జిల్లా కార్యదర్శులు సిహెచ్ నర్సింహ రాజు, బింగి కరుణాకర్, జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిదులు మసాడి ముత్యం రావు,తుమ్మ శోభన్ బాబు, ఓ బి సి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, కిసాన్ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడుగూరి సమ్మిరెడ్డి, బీజేపీ సీనియర్ నాయకుడు జీడి మల్లేష్, ఎస్సీ మోర్చ జిల్లా కార్యదర్శి రాకేష్ ఠాకూర్, మహిళ మోర్చ జిల్లా అధికార ప్రతినిధి రామారెడ్డి,మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు, కొలకాని రాజు,బైరెడ్డి రమణా రెడ్డి,తుర్పాటి రాజు,మాజీ సర్పంచులు రావుల సంపత్, బండారు తిరుపతి మరియు హుజురాబాద్ నియోజక వర్గ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# నాకు గ్రూపులను ఆపాదించొద్దు

**టిక్కెట్లిచ్చిన వారిని గెలిపించుకునే బాధ్యత నేను తీసుకుంటా**

**స్థానిక ఎన్నికల్లో గెలుపు వ్యూహంపై దిశా నిర్దేశం**

**కరీంనగర్ బీజేపీ ముఖ్య నేతల సమావేశంలో కేంద్ర మంత్రి బండి సంజయ్**



**కరీంనగర్, జులై 18(నినాదం)**
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచే అవకాశమున్న నాయకులకు మాత్రమే టిక్కెట్లు వస్తాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. కష్టపడి పనిచేస్తూ ప్రజల్లో మంచి పలుకుబడి ఉన్న నేతలకు టిక్కెట్లు ఇవ్వడమే కాకుండా వారిని గెలిపించుకునే బాధ్యత కూడా తీసుకుంటానని హామీ ఇచ్చారు. భారతీయ జనతా పార్టీలో ఏ గ్రూపు లేదని, ఉన్నదల్లా మోదీ గ్రూప్ మాత్రమేనని అదే బీజేపీ గ్రూప్ అని స్పష్టం చేశారు. దయచేసి తనకు గ్రూపులు ఆపాదించొద్దని, ఎవరైనా బండి సంజయ్ గ్రూప్ అని, మరో గ్రూపు వాళ్లమని ప్రచారం చేసుకుంటే వారికి టిక్కెట్లు కూడా రావని హెచ్చరించారు. ఈరోజు కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో బండి సంజయ్ స్థానిక సంస్థ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక, గెలుపు కార్యాచరణపై ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. కరీంనగర్ మాజీ మేయర్ సునీల్ రావు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ, బీజేపీలో ఈ వర్గం ఆ వర్గమంటూ ఉండదు. జెండా కోసం, పార్టీ కోసం పనిచేయాలి. అంతే తప్ప వ్యక్తి కోసం పనిచేస్తే ప్రోత్సహించే ప్రసక్తే లేదు. బండి సంజయ్ వర్గమైనా సరే. ఇంకే వర్గమైనా సరే. ఉపేక్షించే ప్రసక్తే లేదు. టిక్కెట్లు ఇచ్చే ప్రసక్తే లేదు. అని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా బీజేపీకి అనుకూల వాతావరణం ఉందని బండి సంజయ్ చెప్పారు. గ్రామ పంచాయతీలకు 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో, 19 నెలల కాంగ్రెస్ పాలనలో ప్రత్యేకించి జరిగిన అభివృద్ది ఏమీ లేదని, నిధులు కూడా ఇవ్వలేని చెప్పారు. కేంద్రం ఇస్తున్న నిధులతోనే పంచాయతీల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని చెప్పారు. వీటితోపాటు కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో అదనంగా ఎంపీ లాడ్స్ నిధులు, సీఐఆర్ఎఫ్, జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో గ్రామ పంచాయతీలు, మండలాల్లో అనేక అభివృద్ధి పనులు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. మండలాల్లో కష్టపడి పనిచేస్తూ ప్రజల్లో గుర్తింపు తెచ్చుకున్న నాయకులున్న చోట వారికే టిక్కెట్లు వస్తాయని, మిగిలిన చోట్ల గెలిచే అవకాశమున్న వారిని గుర్తించాలని సూచించారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శనివారం, తెలంగాణ
19 జూలై 2025


# శ్రీ ఎస్‌పిఆర్ గ్లోబల్ స్కూల్లో ఘనంగా బోనాల వేడుకలు

### బోనమెత్తిన ఎస్‌పిఆర్



**కుత్బుల్లాపూర్, జూలై 18 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ చిత్తరమ్మ దేవి నగర్ లోని శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా బోనాల సంబరాలు నిర్వహించారు. ఈ బోనాల వేడుకలకు కుత్బుల్లాపూర్ మాజీ శాసన సభ్యులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఆషాఢమాసంలో జరిగే బోనాల పండుగ సందడి శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ ల్లో అంబర్ అన్న అంటే సంబరాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల సందడి, రంగం, భవిష్యవాణి వంటి వేడుకలతో అమ్మవారికి బోనం సమర్పించి ముక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమానికి చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి, వైస్ చైర్మన్ చైతన్య పున్నారెడ్డి ఉపాధ్యాయులు, తల్లితండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి.. నిరంతరం కృషి

### ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు





**కుత్బుల్లాపూర్, జూలై 18 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, వివిధ కాలనీల సభ్యులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. అందుకు ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళు త్నామని తెలియజేశారు. పలు ప్రాంతాలలో జరగబోయే బోనాల పండగ ఉత్సవాలలో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను ఎమ్మెల్సీకి అందజేశారు.


# అధికారం చేపట్టి నెలలు గడుస్తున్నా.. సమస్యల వలయంలో విద్యారంగం

### ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు



**గుండాల జూలై 18 (నినాదం):** మండల కేంద్రంలో శుక్రవారం ఏఐఎస్ఎఫ్ మండల సమితి ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు విడుదల చేయాలని మండల తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించి, తహసీల్దారుకు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్కె షాహిద్ మాట్లాడుతూ నాటి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేద విద్యార్థుల ఉన్నత విద్య కోసం ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని తీసుకొచ్చారని, దాని ద్వారా ఎంతో మంది విద్యార్థులు లబ్ది పొందారని, నేడు అధికారంలో ఉన్న అదే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్వీర్యం చేసే విధంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. అధికారం చేపట్టి కొన్ని నెలలు గడుస్తున్నా ఇంత వరకు విద్యారంగంలో ఉన్న సమస్యలు పట్టించుకోవడం లేదని, సమస్యలతో విద్యార్థులు సతమతమవుతున్నా విద్యాశాఖ పదవిని రేవంత్ రెడ్డి దగ్గరే పెట్టుకుని కనీసం విద్యార్థుల సమస్యలపై దృష్టి పెట్టకుండా 16 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో చెలగటం ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఈ మొండి వైఖరిని మార్చుకోని స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు వెంటనే విడుదల చేసి, విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం లేక దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు ఇబ్బంది కలుగుతుందని, వెంటనే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల పోరాటాలను ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు కొప్పుల పవన్ కళ్యాణ్, ఎస్కె నాసిర్, ఎస్కె షబ్బీర్, పల్లెర్ల రవి వర్మ, యశ్వంత్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహాల్లోకి వర్షం నీరు



**చేవెళ్ళ జులై 18(నినాదం):** శుక్రవారం కురిసిన వర్షానికి చేవెళ్లలోని ఎస్సీ బాలుర వసతి గృహం (హాస్టల్) జలమలమైపోయింది. ఒక్క వర్షానికే బాలుర ఎస్సీ వసతి గృహంలోకి వర్షపు నీరు చేరింది. చేవెళ్ల పట్టణ కేంద్రంలో ఉన్న వసతి గృహంలో వర్షపు నీటితో సమస్యలతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. వసతి గృహాల పైకప్పులు శిథిలావస్థకు చేరడంతో, వర్షం పడినప్పుడు నీరు గదుల్లోకి చేరుతోంది. దీనివల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. మరికొన్నిచోట్ల, నీటి నిల్వలు ఏర్పడి దోమలు, ఇతర సమస్యలు వస్తున్నాయి. రోడ్డుగా ఎత్తుగా ఉండడంతో బయటనీరు కూడ హాస్టల్లోకి చేరి మోకాలి లోతుగ నీరు నిండింది. అధికారులకు పలుమార్లు విన్నవించిన పట్టించుకోవడంలేదని విద్యార్థులు, సిబ్బంది తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

# వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి తుమ్మల

**ఖమ్మం, జూలై18(నినాదం):** నగరంలోని వెలుగుమట్ల అర్బన్ ఫారెస్ట్ పార్కులో శుక్రవారం పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి ప్రారంభోత్సవం, శంఖుస్థాపన లు చేశారు. ఇందులో వాకింగ్ ట్రాకులు, సైక్లింగ్ ట్రాక్, పిల్లల ఆట స్థలాలు, థీమాటిక్ గార్డెన్లు, విశ్రాంతి మండపాలు, చైన్ లింక్ ఫెన్సింగ్, కార్తీక వన భోజనం డైనింగ్ హాల్, పార్క్ సందర్శకుల కోసం ప్రత్యేకంగా నిర్మించిన భోజన హాల్, కమ్యూనిటీ కిచెన్ సమూహ సమావేశాలు, సామాజిక కార్యక్రమాల కోసం నూతనంగా నిర్మించిన వంటగది, అటవీ మంటలు, ఇతర అవసరాల కోసం వినియోగించేందుకు ట్రాక్టర్ విత్ వాటర్ టాంకర్, బ్యాటరీ ద్వారా నడిచే చెత్త తొలగింపు వాహనం, పార్క్ పరిసరాల్లో పరిశుభ్రత కోసం మున్సిపాలిటీ అందించిన ప్రత్యేక వాహనంలు



ఉన్నాయి. ఈ అభివృద్ధి పనులు హరిత నిధి, మున్సిపల్ నిధులతో చేపట్టబడుతున్నాయి. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజల ఆరోగ్య పరిరక్షణకు, జీవన ప్రమాణాల మెరుగుదలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ఖమ్మం నగరం నగర హరితవనం అభివృద్ధి, పరిశుభ్రతలో ఆదర్శ నగరంగా ఎదుగుతోందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, నగరాల్లో హరిత వృద్ధి వాతావరణ నాణ్యతను మెరుగుపరచడమే కాకుండా, ప్రజారోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుందన్నారు. ప్రతి మొక్క కూడా భవిష్యత్ తరాలకు ఆశగా నిలుస్తుందన్నారు. 'ఒక మొక్క అమ్మ పేరు మీద' కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరు తమ తల్లి జ్ఞాపకార్థంగా ఒక మొక్కను నాటాలని, దాన్ని సంరక్షించాలని అన్నారు. వన మహోత్సవం క్రింద నాటిన మొక్కలను రక్షించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజల చురుకైన భాగస్వామ్యం ఈ మహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేస్తోందని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా వన మహోత్సవంలో భాగంగా "ఒక మొక్క అమ్మ పేరు మీద" అనే అంశంపై భారీ స్థాయిలో వృక్షార్చన కార్యక్రమం నిర్వహించబడింది. మంత్రి, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, డీఎఫ్ఓ సిద్దార్థ్ విక్రమ్ సింగ్, జిల్లా అధికారులు, ఎఫ్‌డిఓ మంజుల, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, మునిసిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు, అటవీ శాఖ అధికారులు, సిబ్బంది, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి నేను సైతం కార్యక్రమం ద్వారా చేయూత





### పూర్వ విద్యార్థుల సహకారంతో విద్యా సామాగ్రి అందించిన ఎమ్మెల్యే జారె

**దమ్మపేట, జూలై 18(నినాదం):** అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రతిరోజు ప్రజా సంక్షేమంలో ఎన్నో కార్యక్రమాల ద్వారా నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేస్తున్నారు. ఈ క్రమంలో విద్యారంగం అభివృద్ధికి మరో అడుగు ముందుకేసి ప్రభుత్వ పాఠశాలల స్థాయిని మెరుగుపరచాలని ఉద్దేశ్యంతో విద్యార్థులకు ఉత్తమ విద్య వాతావరణం కల్పించాలనే లక్ష్యంగా విద్యాభివృద్ధికి నేనుసైతం చేయూత అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ మేరకు నాగుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి 2002-03 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థుల సహకారంతో పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు అవసరమైన విద్యాసామాగ్రిని అందజేశారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ విద్యాభివృద్ధికై పూర్వ విద్యార్థుల సహకారం మరువలేనిదని కొనియాడారు. ప్రతి పాఠశాలలోని విద్యార్థులకు వారి విద్యాభివృద్ధికి పూర్వ విద్యార్థుల సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు. అనంతరం పాఠశాల ఆవరణలో పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ శ్రమదానం నిర్వహించి, పరిసరాల్లో పెరిగిన పిచ్చిమొక్కలను స్వయంగా తొలగించారు. వేసవిలో నిర్వహించిన సమ్మర్ క్యాంపుల్లో పాల్గొన్న విద్యార్థులకు ప్రోత్సాహంగా మెమెంటోలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కీసరి లక్ష్మీ, ప్రధానోపాధ్యాయురాలు సరళ, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ప్రభుదాస్, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ను రాజకీయంగా ఉరి తీసేందుకు రాష్ట్ర ప్రజలు ఎదురుచూస్తుండ్రు

### పాలమూరును వలసల పాలు చేసిందే కాంగ్రెస్ పాలన
### రాష్ట్ర మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మండిపాటు




**వనపర్తి ప్రతినిధి, జులై 18 (నినాదం):** కాంగ్రెస్ పార్టీని రాజకీయంగా ఉరి తీసే సమయం కోసం రాష్ట్ర ప్రజలు ఎదురుచూస్తున్నారని, రేవంత్ చావు భాష చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారని రాష్ట్ర మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మండిపడ్డారు. శుక్రవారం పాలమూరు జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంలో నిర్వహించిన సభలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని ఆయన ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ పాలనలో వలసల జిల్లాకే ఉపాధి కోసం వలసలు వచ్చేలా చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదని, 19 నెలల కాంగ్రెస్ పాలనలో పాలమూరు నుండి తిరిగి వలసలు మొదలయ్యాయని ఆయన గుర్తు చేశారు. 2014 వరకు కల్వకుర్తి ఎత్తిపోతల పథకం కింద నీళ్లు అందింది 13 వేల ఎకరాలకు మాత్రమేనని,కాంగ్రెస్ అంటే పెండింగ్ ..కేసీఆర్ అంటే రన్నింగ్ ..భీమా , నెట్టెంపాడు, కల్వకుర్తి, కోయిల్ సాగర్ వంటి పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి సాగునీరు అందించింది కేసీఆర్ అని చెప్పారు. జూరాల చివరి ఆయకట్టుకు సాగునీరు అందించిన ఘనత బీఆర్ఎస్ పార్టీదేనని, కల్వకుర్తి ఎత్తిపోతల కింద దాదాపు 5 లక్షల ఎకరాలకు సాగునీరు అందించిన ఘనత బీఆర్ఎస్ పార్టీదేనని పేర్కొన్నారు. 90 శాతం పూర్తయిన పాలమూరు, రంగారెడ్డి ఎత్తిపోతల పనులను 19 నెలలుగా పడావు పెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమని, పూర్తయిన టెండర్లను రద్దు చేసి వందల కోట్ల అదనపు భారం మోపుతున్న పాపం కాంగ్రెస్ ప్రభుత్వానిదని అన్నారు. కాంగ్రెస్ నిర్లక్ష్యం మూలంగా వట్టెం పంప్ హౌస్ నీట మునిగితే దానిని పట్టించుకున్న పాపాన పోలేదని, పాలమూరు బిడ్డను చెప్పుకుంటున్న రేవంత్ గత 19 నెలలలో తట్టెడు మన్ను ఎత్తిన పాపాన పోలేదు .. ఒక్కసారి కూడా పాలమూరు, రంగారెడ్డి ఎత్తిపోతల పనుల మీద సమీక్ష చేయలేదన్నారు. పాలమూరు, రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి తన మామ స్వర్గీయ సూదిని జైపాల్ రెడ్డి పేరు పెట్టుకున్నందుకయినా దాని పనులు వేగవంతం అవుతాయి అని అనుకున్నాం ..పేరు పెట్టి ఏడు నెలలు కావస్తున్నా పనుల్లో పురోగతి లేదని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటుతున్నాయి .. కాళ్లు తంగెళ్లు దాటడం లేదు..రేవంత్ నాయకత్వంలో పాలమూరుకు మేలు జరగడం సంగతి తర్వాత ..కీడు చేయకుంటే అదే పదివేలని చెప్పారు. మే నెలలో కృష్ణా నదికి వరద మొదలైనా కల్వకుర్తి ఎత్తిపోతల మోటార్లు ఆన్ చేయకుండా 45 రోజులు కాంగ్రెస్ ప్రభుత్వం మీనమేషాలు లెక్కించిందని, నిజంగా ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఈ పాటికి సగం చెరువులు, కుంటలు నిండేవని అన్నారు. కేసీఆర్ గురించి, ఆయన కుటుంబం గురించి రేవంత్ అనుచిత వ్యాఖ్యలు గర్హనీయం..రాజకీయాల్లో హత్యలుండవ్ ..ఆత్మహత్యలే ఉంటాయని, అభివృద్ధి చేసేందుకు వచ్చిన బంగారం లాంటి అవకాశాన్ని రేవంత్ రెడ్డి తన చర్యలను వ్యతిరేకించిన వారి మీద పగ తీర్చుకునేందుకు ఉపయోగించుకుంటున్నాడని అన్నారు. రాజకీయాల్లో ఎందరో నియంతలు నేలకూలారు ..వారి సరసన భవిష్యత్తులో రేవంత్ చేరడం ఖాయమని, ప్రభుత్వ అధికారిక సభలను రాజకీయ సభలుగా మార్చి ప్రతిపక్ష నేత మీద చావు భాష ప్రయోగిస్తున్న ఏకైక సీఎం రేవంత్ రెడ్డి అని ఎద్దేవ చేశారు

# బ్రిడ్జి నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయండి

### మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతిపత్రం అందజేత

**చేవెళ్ల జులై (నినాదం):** అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జి పనులను త్వరగా పూర్తి చేయాలని,వర్షాకాలంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని మాల సంక్షేమ సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చొక్కంపేట ఆంజనేయులు పేర్కొన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలంలోని చర్లగూడ గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిపై, నిర్మిస్తున్న బ్రిడ్జి అసంపూర్తిగా ఉండటంతో, ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. వర్షాకాలంలో రాకపోకులకు అంతరాయంతో పాటు, ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని సూచించారు. మూడు సంవత్సరాల క్రితం ప్రారంభించిన నిర్మాణ పనులు నేటికీ పూర్తవ్వలేదని, అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జి వలన వ్యవసాయదారులు, రైతులు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. షాబాద్ మెయిన్ రోడ్డు నుండి చండగూడ గ్రామం వరకు, 9 కోట్ల రూపాయలు నిధులు మంజూరు అయినప్పటికీ, ఈ పనులు జాప్యం ఎందకు అని ప్రజలు వ వాపోతున్నారని, మండిపడ్డారు. గతంలో వందనాలు లేకపోవడంతో వాగు దాటుతున్న క్రమంలో వాగులో పడి, ఇద్దరు చనిపోయారని, ప్రజా సమస్యలను దృష్టిలో ఉంచుకొని, అధికారులు, కాంట్రాక్టర్లు త్వరగా బ్రిడ్జి పనులు పూర్తి చేయాలని,అన్నారు. ఈ సమస్యపై గతంలో సంబంధిత అధికారులకు విన్నపించుకున్న ఫలితం లేకుండా పోయిందని, ఆవేదన వ్యక్తం చేశారు. అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జి పనులను పూర్తి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సంఘం నాయకులు చొక్కంపేట చంద్రశేఖర్, ఈరమళ్ళ మల్లేష్, బర్దాకి అంజయ్య, మల్కాపూర్ సత్యనారాయణ, దేవరాంపల్లి కృష్ణ, చొక్కంపేట రాజు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు అన్యాయం చేస్తే ఊరుకోం

### 2013 భూ సేకరణ చట్ట ప్రకారం న్యాయం చేయాలి
### సీపీఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి, మాజీ జెడ్పీటిసి పగడాల యాదయ్య





**చేవెళ్ల జులై 18( నినాదం):** రైతులకు అన్యాయం చేస్తే కమ్యూనిస్టు (సిపిఐ)పార్టీ చూస్తూ ఊరుకోదని సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మాజీ జెడ్పీటిసి పగడాల యాదయ్య హెచ్చరించారు. శుక్రవారం చేవెళ్ల నియోజకవర్గం మన బాద్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని ఎంకపల్లి గ్రామంలో లోని సర్వేనెంబర్ 180 లోగాల భూమిని ప్రభుత్వం గోశాలకు కేటాయించడానికి నిరసిస్తూ, సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్ అధ్యక్షతన ఎన్కెపల్లి రైతుల 14వ రోజు రిలే దీక్షలకు మద్దతు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమానికి సీపీఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మాజీ జెడ్పిటిసి సభ్యులు పగడాల యాదయ్య, హాజరై మాట్లాడుతూ మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని ఎంకేపల్లి వార్డులో సర్వేనెంబర్ 180 లో 99.14 ఎకరాల భూమిని ప్రభుత్వం ప్రైవేట్ గోశాలకు కేటాయించడాని తీవ్రంగా వ్యతిరేకించారు. తరతరాలుగా ఆ భూమిని నమ్ముకుని జీవనాధారం పొందుతున్న పేదలు, బడుగు బలహీన వర్గాల నోట్లో మట్టి కొట్టే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం మానుకోవాలని హెచ్చరించారు. రంగారెడ్డి జిల్లాలో పేదలు బడుగు బలహీన వర్గాలకు చెందిన భూములను కాంగ్రెస్ ప్రభుత్వం రాబందుల లాక్కొని బడా కార్పొరేట్లకు అప్పజెప్పాలని చూస్తుందని అదే బలిసిన వారి జోలికి వెళ్లడం లేదని అన్నారు. రంగారెడ్డి జిల్లాలో ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములు, పోరంపోగు, చెరువు శిఖం ఇలా అనేక ప్రభుత్వ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులు అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు కబ్జాలు చేస్తుంటే రెవెన్యూ యంత్రాంగం ఏం చేస్తుందని ప్రశ్నించారు. అలాంటి రియల్ ఎస్టేట్ బ్రోకర్ల దగ్గరికి రెవెన్యూ యంత్రాంగం పోకుండా పేదలు,దళితులు సాగు చేసుకుంటున్న భూమిని లాక్కోవాలని చూస్తే సిపిఎం ఎర్రజెండా చూస్తూ ఊరుకోదని పేదలకు సిపిఎం పార్టీ అండగా ఉంటుందని అన్నారు -జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాడిగళ్ల భాస్కర్ మాట్లాడుతూ... పటేల్ పట్వారిలకు, దేశ్ముకులకు వ్యతిరేకంగా ఎర్రజెండా నాయకత్వాన జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వల్ల పేదలకు, దళితులకు రెండు ఎకరాలు, మూడెకరాల భూమి భూమి వచ్చిందని ఫలితంగా పేదలు ఆ భూములపై జీవనాధారం కొనసాగిస్తుంటే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పేదల భూములు లాక్కొని ప్రైవేట్ గోశాలలకు అప్పజెప్పడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు గోవులపై ప్రభుత్వానికి ప్రేమ ఉంటే ఆ గోవులను ఎన్కేపల్లి పేద రైతులకు దానం చేస్తే వారే వాటి పోషణ చూసుకుంటారని అన్నారు. గోశాల పేరుతో పేదల భూములు లాక్కుంటే ఊరుకునేది లేదని రెవెన్యూ యంత్రాంగాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాడిగళ్ల భాస్కర్, జగదీష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కందుకూరి జగన్ కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ప్రకాష్ కారత్ సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్, సిపిఎం మొయినాబాద్ మండల కన్వీనర్ ప్రవీణ్ కుమార్ సిఐటియు మొయినాబాద్ ట్రాన్స్పోర్ట్ యూనియన్ మండల ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మొయినాబాద్ సిఐటియు మండల నాయకులు శ్రీనివాస్, వెంకటయ్య, ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఎర్రవల్లి శ్రీనివాస్,బేగరి అరుణ్ కుమార్ ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల అధ్యక్ష కార్యదర్శులు చరణ్ గౌడ్ రేష్వంత్ తదితరులు పాల్గొన్నారు.